# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 24-05-2024

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2024-05-24 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2024-05-25 | 2024-05-26 | 2024-05-27 | 2024-05-28 | 2024-05-29 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 38.2 | 38.6 | 36.8 | 36.4 | 39.5 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 26.6 | 25.8 | 26.2 | 25.5 | 25.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 72 | 75 | 77 | 78 | 77 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 55 | 57 | 51 | 54 | 56 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 10 | 8 | 6 | 6 | 5 |
| గాలి దిశ (డిగ్రీ) | 270 | 270 | 270 | 270 | 270 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 7 | 4 | 3 | 2 | 3 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 36-39 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 25-27 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. పండు ఈగ నివారణగా ఫిరమోన్ ఎరలను (లేక) ఐ.ఐ.హెచ్.ఆర్. ఎరలను ఎకరాకు 8-10 చొప్పున నేల నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో పిండి నల్లి ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణకు మలథియాన్ 2 మీ.లీ. /లీ. + శాండోవిట్ 1 మీ.లీ./లీ. నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి నారు మడులు వేసుకునే రైతులు సరైన రకాలను ఎన్నుకొని కిలో విత్తనానికి 3 గ్రా. కార్బెండిజమ్ చొ.న. కలిపి విత్తనశుద్ధి చేసుకొని విత్తుకోవాలి. నారు మడి నుంచి నారు పీకే వారం రోజుల ముందు కార్బోఫ్యురాన్ 3జి. గుళికలు 5 సెంట్ల నారు మడికి 850 గ్రా. చొ.న. కలిపి విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. |
| వరి | ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా.(లేక) రైనాక్సిపైర్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| చెఱకు | • ప్రస్తుతం చెరకు పంటలో పీక పురుగు ఆశించి నష్టపరిచేందుకు అనువుగా వుంది. నివారణగా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమబద్ధమైన నీటి తడులు ఇవ్వాలి. మొవ్వు చనిపోయిన మొక్కలనుండి మొవ్వును పీకి తగులబెట్టాలి. లార్వాల నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మీ.లీ. / లీ. నీటికి చొప్పున కలిపి పంటపై నాటిన 4, 6 మరియు 9 వారాలలో మొవ్వంతా బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. పురుగు ఉధృతిని గమనించడానికి ప్రతి 300 చ.మీ.కు ఒకటి చొ.న. దీపపు ఎరలను అమర్చుకొని పురుగు ఉధృతిని బట్టి స్పైనోసాడ్ 0.25 మి.లీ./ లీ. (లేక) ఫ్లూబెండమైడ్ 0.2 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |